గణాంకాలు దారుణంగా మారాయి. ఉదాహరణకు అమెరికన్ పర్‌స్పెక్టివ్స్ సర్వే ప్రకారం...

- 1990లో పదిమంది కంటే ఎక్కువ స్నేహితులు ఉన్నవారి శాతం 40 శాతం కంటే ఎక్కువ ఉంటే 2021లో కేవలం 15 మందికే ఆపాటి మిత్రులు ఉన్నారు.
- ఇదే వ్యవధిలో 'నాకు అసలు స్నేహితులే లేరు' అని బాధపడుతున్నవారి సంఖ్య 3 నుంచి 15 శాతానికి పెరిగింది.
- ఏదన్నా సమస్య వస్తే మిత్రులను సంప్రదించేవారి సంఖ్య 45 శాతం నుంచి 22 శాతానికి పడిపోయింది.
- ఈ విషాదం ఆడవారికంటే మగవారిలోనే ఎక్కువగా కనిపించింది.

**చేజేతులా!**

ముందు చెప్పుకొన్నట్టుగా కెరీర్, చదువుల చుట్టూ అల్లుకున్న జీవితమే మిత్రుల ప్రాధాన్యత తగ్గడానికి ముఖ్య కారణం. దీంతోపాటు సోషల్ మీడియా, నగరీకరణ కూడా స్నేహాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే కొవిడ్ వచ్చి ఆఖరి దెబ్బతీసింది. నట్టింట్లోనే వినోదాన్ని పంచే ఓటీటీలు, వర్క్ ఫ్రమ్ హోమ్ తీరు, ఇంట్లోంచి బయటకు అడుగుపెట్టాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్లోనే అన్నీ తెప్పించుకునే సౌలభ్యం... ఇవన్నీ లాక్‌డౌన్‌తోనే అలవాటయ్యాయి. ఫలితంగా మనిషికున్న సామాజిక నైపుణ్యాలు అవసరం లేకుండా పోయాయి. జాబ్ సేజ్ అనే సంస్థ 25 శాతం మంది, తాము ఇప్పటివరకూ భౌతికంగా కలవని సహోద్యోగులతో పనిచేస్తున్నట్టు చెప్పింది. ఇలాంటి పరిస్థితుల్లో, అంతా ఆన్‌లైన్లోనే సాధ్యం అనిపించే మనస్తత్వం అలవడింది. కొవిడ్ సమయంలో ఏర్పడిన చిరాకులు, భయాలు, అభిప్రాయాలతో కూడా మిత్రులతో గొడవపెట్టుకుని దూరమైన సందర్భాలు లెక్కలేనన్ని ఉన్నాయని సైకాలజిస్టులు చెప్పుకొస్తున్నారు. ఇక కొవిడ్, కెరీర్లతోపాటుగా మన మిత్రత్వం మంటగలిసేందుకు దోహద

## మనవాళ్లు కాస్త నయం

ప్రపంచవ్యాప్తంగా స్నేహాలు పల్చబడుతూ, దాని పర్యవసానం మన దేశంలోనూ కనిపిస్తున్నా... ఇతరులతో పోల్చుకుంటే మన పరిస్థితి అంత దారుణంగా లేదు. కుటుంబానికీ, బంధాలకు భారతీయులు ఇచ్చే విలువే ఇందుకు కారణం కావచ్చు. ఉదాహరణకు IPSOS అనే సంస్థ చేపట్టిన సర్వేలో స్నేహితుల వల్ల తాము చాలా సంతోషంగా ఉన్నామని ఏకంగా 44 శాతం మంది ఒప్పుకొన్నారు. జపాన్‌లో ఇది కేవలం 14 శాతమే ఉండటం విచిత్రం. Snap Inc. అనే సంస్థ చేసిన మరో సర్వేలో భారతీయులు సగటున ఆరుగురు ప్రాణ స్నేహితులతో చాలా దేశాల కంటే ముందంజలో ఉన్నారని తేలింది. అంతేకాదు! చాలామందితో పోలిస్తే భారతీయులు చాలా త్వరగా స్నేహాన్ని పెంచుకోగలరట. తొలి సంభాషణతోనే ఓ వ్యక్తిని మిత్రుడిగా మార్చుకునే అవకాశం మన దగ్గర 23 శాతం కనిపించినట్టు చెబుతున్నదీ సంస్థ.



పడుతున్న మరో చిత్రమైన కారణం ఉంది. అదే థర్డ్ ప్లేస్!

**ఏమిటీ థర్డ్ ప్లేస్?**

ఊళ్లో ఇప్పటికీ బంధాలు ఎలా నిలిచి ఉన్నాయో గుర్తుచేసుకుంటే ఈ థర్డ్ ప్లేస్ ఏమిటో అర్థం అవుతుంది. ఊరి జనం రోజులో కాసేపు రచ్చబండ మీదో, వాగు దగ్గరో, అరుగుల మీదనో కలుసుకుని కబుర్లు కలబోసుకుంటారు. కొన్నాళ్ల క్రితం మిత్రులంతా ఇలాగే కలుసుకునేవారు. బడ్డీ కొట్ల దగ్గరా, లైబ్రరీల ముందు, ప్లే గ్రౌండులో, డాబాల మీదా, నాలుగు వీధుల కూడళ్లలో... ఇలాంటి ఏ ప్రదేశాన్ని చూసినా కుర్రాళ్ల నవ్వులు వినిపించేవి. ఇల్లు, పని చేసే చోటు కాకుండా ఒక వ్యక్తి స్వేచ్ఛగా మెసలగలిగే చోటే ఇలాంటి థర్డ్ ప్లేస్. మనిషి నాగరికతలో వీటిది చాలా ముఖ్యమైన పాత్ర అంటారు శాస్త్రవేత్తలు. స్నేహాలు బలపడేందుకు, మంచిచెడులను చర్చించుకునేందుకు, కష్టాలను ఇతరులు పంచుకునేందుకు... ఇలా అన్నిరకాల సామాజిక అవసరాలకు ఆలంబనగా ఈ థర్డ్ ప్లేసెస్ ఉండేవి. అవి గ్రీకుల స్నానఘట్టాలు కావచ్చు, మన రంగస్థలాలు కావచ్చు... మిత్రత్వం నుంచి రాజకీయ చర్చల వరకు వేదికలుగా ఉండేవి. ఈ థర్డ్ ప్లేస్ ఎలా ఉండాలి అనేదానికి కూడా చాలా నిర్వచనాలే కనిపిస్తాయి. అది ఒక తటస్థ వేదికగా ఉండాలి, హోదాల ప్రసక్తి ఉండకూడదు, సరదా వాతావరణంలో ఉండాలి, తొందరగా వెళ్లి కాసేపు గడిపేలా ఉండాలి, సంభాషణకే అక్కడ ప్రాధాన్యత కనిపించాలి, ఎవరు వస్తున్నారు ఎవరు వెళ్తున్నారు అనే విషయాన్ని పెద్దగా పట్టించుకోని ప్రదేశమై ఉండాలి... లాంటి లక్షణాలతో ఓ థర్డ్ ప్లేస్ ఉండాలని చెబుతారు. మనం ముందు చెప్పుకొన్న ప్రదేశాలన్నీ ఇలాంటివే! మరి ఇప్పుడు మనం అలాంటి చోట్లకు వెళ్తున్నామా అంటే లేదని ఒప్పుకోవాల్సిందే. రోజు మొత్తంలో ఖాళీ దొరకదు. ఒకవేళ కుదిరినా మొబైల్ ఆ సమయాన్ని మింగేస్తుంది, ఓటీటీలు మన కళ్లను సొంతం చేసుకుంటాయి, వారాంతపు సెలవులు ఊరు చుట్టుపక్కల చూసి రమ్మని ఊరిస్తాయి. ఇక థర్డ్ ప్లేస్ ఎక్కడ మిగిలింది?

**స్నేహం లేకపోతే శూన్యమే!**

జీవితం సాఫీగా గడిచిపోతున్నది. కెరీర్ అద్భుతంగా సాగిపోతున్నది. ఏది కావాలంటే అది కొనుక్కోగలుగుతున్నారు. డబ్బులు పెడితే పని

